## రెడ్‌క్రాస్ అడ్‌హక్ కమిటీ ప్రమాణ స్వీకారం

ఒంగోలు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అడ్‌హక్ కమిటీ ప్రమాణ స్వీకారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, కలెక్టర్ వినయ్‌చంద్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా రెడ్‌క్రాస్ అడ్‌హక్ కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ గుండవరపు రాఘవ, ఉపాధ్యక్షునిగా దాడి ఆంజనేయులు, కార్యదర్శిగా స్టెప్ సీఈవో బి.రవి, కోశాధికారిగా పిన్నక హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా కుర్రా భాస్కర్‌రావు, డాక్టర్ బుర్రి తిరుమలరావు, బేతాళ శ్రీనివాసులు, ఎన్.రామక ృష?, డాక్టర్ షేక్ షకీర్, డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, రాచపూడి శ్రీక ృష? ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఛైర్మన్ గుండవరపు రాఘవ మాట్లాతడుతూ రెడ్‌క్రాస్ ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తామన్నారు. ఒంగోలు రెడ్‌క్రాస్‌లోని రక్తనిధి కేంద్రాన్ని గాడిలో పెడతామని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద గ్రానైట్ క్వారీల యజమానులు రెడ్‌క్రాస్ సంస్థకు రూ.కోటి విరాళం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆ నిధులతో బ్లడ్ బ్యాంక్ అభివ ృద్ధి పనులతోపాటు ఆవరణలో యోగా, ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రెడ్‌క్రాస్ సేవలను అందించేందుకు వీలుగా కళాశాల స్థాయిలోని యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఒంగోలు దామచర్ల సక్కుబాయమ్మ మహిళా డిగ్రీ కళాశాల, సెప్టెంబరు 5, 6, 7 తేదీల్లో మార్కాపురంలోని ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు.

# నెమిలిగుండ్ల జలపాతం... కనువిందు



గిద్దలూరు : నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షంతో రాచర్ల మండలం జెల్లివారి పుల్లలచెరువు సమీప నెమిలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం సమీప జలపాతం భక్తులకు కనువిందు చేసింది. దేవస్థానానికి అత్యధికంగా వచ్చిన భక్తులు నెమలిగుండ జలపాతాన్ని తిలకించి తన్మయు లయ్యారు. శ్రావణ మాసంలో వివాహాలు చేసుకున్న నూతన వధూవరులు తమ ఇంటి దేవుడ్కెన రంగ నాయకస్వామి సన్నిధికి వచ్చి గుండలో మూడు మునకలేశారు. మొక్కులు తీర్చు కున్నారు. ఇటీవల వర్షాలతో నల్లమల కొండలు పచ్చదనం కళకళలాడుతుండగా... జలపాతం పైనుంచి దుమకడం ప్రక ృతి అందాలకు వన్నె తెచ్చింది. భక్తులు తమ చరవాణుల్లో ఈ అందాలను బంధించారు. సెల్ఫీలు తీసుకుని ముగ్ధ లయ్యారు. నెమిలి గుండం జలపాతం ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా..యువత సెల్ఫీలు తీసుకోవడంలో నిమగ్నమయ్యారు.

మొదటి పేజీ తరువాయి

### ప్రతీ ఒక్కరూ చట్టాలను గౌరవించాల్సిందే

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజనకు మూడేళ్లు గడుస్తాయని పేర్కొన్నారు. వచ్చే ఉపాధ్యాయ దినోత్సవం రోజున నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సాధికరత అంశాలపై బోధనలు చేద్దామని మోదీ అన్నారు. ప్రపంచ దేశాలను చుట్టి వచ్చిన ఐఎన్ఎస్‌వీ తరైణి బృందానికి ఈ కార్యక్రమం ద్వారా మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫీఫా అండర్ 17 వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యమిస్తున్నందున ఇక్కడికి వచ్చే అన్ని దేశాల జట్లకు స్వాగతం పలికారు. యువకులు అందరూ ఆటలకు ప్రాధాన్యమివ్వాలని.. క్రీడా మంత్రిత్వశాఖ స్పోర్ట్స్ టాలెంట్ సర్చ్ పోర్టల్‌ను రేపు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడో స్వచ్ఛ భారత్ వార్షికోత్సవం నాటికి బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా 2.3 లక్షల గ్రామాలు అవతరించనున్నాయని ప్రధాని అన్నారు. దేశ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ భారతీయ పండగలు ప్రకృతితో అనుసంధానమై ఉంటాయని వివరించారు.

### ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేస్తా

లేదన్నారు. తనపై 24 కేసులు పెట్టినా తాను భయపడలేదని సీఎం తెలిపారు. తాను ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కాకినాడలో అన్ని స్థానాల్లోనూ తెదేపాను అఖండ మెజారిటీతో గెలిపించాలని, తమ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఆకాశమే హద్దుగా కాకినాడను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

### మీకు తోడుగా నేనుంటా

ధ్వజమెత్తారు. కార్పొరేషన్ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు మూడున్నరేళ్ల పాలన చూసి ఓటు వేయాలని సూచించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, చంద్రబాబు మోసాలకు గుణపాఠం చెప్పాలన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు.. అసెంబ్లీ ఎన్నికలకు నాంది అవుతాయని జగన్ అన్నారు. కాకినాడ నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనకు వదిలేయాలని, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రజలందరికీ తాను తోడుగా ఉంటానని భరోసాయిచ్చారు. తాము అధికారంలోకి రాగానే 'నవరత్నాల' హామీలతో పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడతామని హామీయిచ్చారు.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

పగిడ్యాల: మండల కేంద్రంతోపాటు ముచ్చుమర్రి, నెహ్రూనగర్, ప్రాతకోట గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి విగ్రహాలను భాజాభజంత్రీలతో పురవీధుల్లో వూరేగించారు. అనంతరం నెహ్రూనగర్ గ్రామంలోని ఉత్సవ కమిటీ సభ్యులు క ృషా?నది, మిగతా గ్రామాల ప్రజలు మచ్చుమర్రి పుష్కరఘాట్ వద్ద విగ్రహాలను నిమజ్జనం చేశారు. మచ్చుమర్రి ఎస్సై బాలనర్సింహులు బందోబస్తు నిర్వహించారు.

## వాగుల్లో జలకళ..రైతుల్లో ఆనందం



ఉయ్యాలవాడ : వర్షాభావ పరిస్థితిలో రైతు కొట్టు మిట్టాడు తున్న సమయంలో వరుణ దేవుడు కరణించాడు. దీంతో నియోజకవర్గంలోని గ్రామాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వంకలు, వాగులు పొంగిపొర్లాయి. సాగు చేసిన పంటలకు వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వినాయకుల నిమజ్జనం ఎలా చేయాలని కలత చెందిన భక్తులు భారీగా వర్షం రావడంతో వూపిరి పీల్చుకున్నారు. ఉయ్యాలవాడలోని కొండసుంకేసుల, కల్వటాల మీదుగా ఉన్న ఎర్రవాగు, సీపీడబ్ల్యూ స్కీం జలమయమయ్యాయి. 9.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలానికి వక్కిలేరు ప్రాణం. ఎంతో మంది ఈ ఏటిలో ప్రవాహం ఎప్పుడొస్తుందానని ఎదురు చూస్తుంటారు. ఈ ఏటిలో నీరుంటే కరవుఛాయలు ఈ మండలంలో కన్పించవు. అలాంటి ఈ ఏటిలో నిన్న మొన్నటి వరకు నీటి జాడలేదు. రైతులు, ప్రజలు ఏటి దుస్థితి చూసి ఆవేదన చెందని రోజులేదు. అయితే వరుణుడు కరుణించడంతో గత రెండు రోజులనుంచి నీటి ప్రవాహం కన్పించింది.

## మా ఆందోళన ప్రజాందోళనగా మారుతుంది

భువనేశ్వర్ : ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకపోతే తమ ఆందోళన ప్రజాందోళనగా మారుతుందని 488 వర్గం కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు పవిత్ర మహాలా హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలకు పూర్తిస్థాయి గ్రాంట్స్ ఇవ్వాలని, తాత్కాలిక సిబ్బందిని పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ భువనేశ్వర్ పీఎంజీ వద్ద కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆందోళన కొనసాగుతుంది. వేలాది మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు విధులు బహిష్కరించి పీఎంజీ వద్ద ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం, ఆందోళనకారుల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఆందోళన కారులు పీఎంజీ వద్ద రోడ్డుపై వినాయకుని పూజలు నిర్వహించి నిరసనలు ప్రదర్శించారు. నువాఖాయి పండగ రోడ్లపై చేపట్టారు. ఆందోళనలో ఉన్న పశ్చిమ ఒడిశా ప్రాంతానికి చెందిన ఉపాధ్యా యులు, అధ్యాపకులు, సిబ్బంది పూజల్లో పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ పోటీలు



కోయంబత్తూరు : ఇటీవల జరిగిన ప్రపంచ ఛాయాగ్రహణ దినోత్సవం సందరరేగా 'పిక్సెల్ పరొక్ట్' పేరిట కోయంబత్తూరులో ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. 'నీరు' అంశంపై స్థానిక జెన్నీ రెసిడెన్సీలో ఆర్ట్ హ్యూస్ గాలెరీ, ఫొలిడల్‌లు సంయుక్తంగా పోటీని నిర్వహించాయి. తమిళనాడు, కేరళ, గుజరాత్, హర్యానా, ముంబయి, దిల్లీ, కోల్‌కతా, రాజస్థాన్, బీహార్, గజియాబాద్, గోవా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వ ృత్తి, ఔత్సాహిక ఛాయాగ్రాహకులు ఇందులో పాల్గొన్నారు. శ్రీనివాసన్, కె.జయరామ్, గాయత్రీ దేవిలు మొదటి మూడు స్థానాలలో నిలిచారు. ఫొలిడల్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో డేవిడ్ విజేతలకు బహుమతులు అంద జేశారు. సీఎంటీ ఆర్ట్ హౌస్, వూటీ థండర్ వరల్డ్ వ్యవస్థాపకులు విన్సెంట్ అడ్కెకలరాజ్ పోటీలో పాల్గొన్నారు. 'నీరు' అంశాన్ని భారతదేశానికి అన్వయిస్తూ అత్యంత ఆకర్షణీ యంగా ఫొటోలు తీసి ప్రదర్శించారు.

## ఇత్తడి నమూనాలో ఒదిగిన స్వాతంత్ర్య సమరయోధులు

బ్రహ్మపుర : స్వాతంత్ర్య సమరంలో దేశ ప్రజలను ఏకతాటిపై నడిపించి ఉద్యమాలను ఉద్ధ ృతంగా ముందుకు నడిపించిన, ముఖ్యంగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను స్మరిస్తూ నగరానికి చెందిన సందక ఆనందరావు ఇత్తడితో వినూత్న నమూనా రూపొందించారు. 'స్వాతంత్ర్య సమరయోధుల చెట్టు' పేరిట ఆయన దీనికి నామకరణం చేశారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 32 రోజులపాటు రోజుకు 8-9 గంటలు శ్రమించి ఈ ఈ నమూనాను తీర్చిదిద్దానని చెప్పారు. 24 ఇంచీల ఎత్తున, 23 ఇంచీల వ్యాసార్థంలో ఉన్న ఈ చెట్టుపై 64 ఇత్తడి ఆకులు ఏర్పాటు చేశానన్నారు.

వాటిలో 54 ఆకులపై గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్ర బోస్, గోపాలక ృష? గోఖలే, బాలగంగాధర తిలక్, సరోజిని నాయుడు, భగత్ సింగ్ తదితరుల పేర్లు చెక్కానని ఆయన పేర్కొన్నారు. మొత్తం చెట్టును 92 ముక్కలుగా విడదీసి తిరిగి జతచేయవచ్చునని ఆనందరావు వివరించారు.

### కొరాపుట్‌లో 11 ఏళ్ల ఉత్సవం...

కొరాపుట్: పట్టణంలో 11 ఏళ్లకు ఓసారి నిర్వహించే షోడష గణపతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి కలశయాత్ర, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 'మెట్రో' ఛార్జీ తగ్గింపు

చెన్నై : ప్రయాణికుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో రెండు నెలలకు ఛార్జీల వెసులు బాటును మెట్రో రైలు ప్రకటించింది. ఇప్పటి వరకు ఛార్జీలు ఎక్కువగా ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు వాటిలో ప్రయాణించేందుకు సంకోచి స్తున్నారు. మరో వైపు మిగతా రాష్ట్రాలతో పోల్చితే చెన్నైలో మెట్రో రైలు ఛార్జీలు తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వెసులుబాటు కల్పిస్తున్నారు. పండుగ రోజు లలో 20 శాతం రాయితీ ఇస్తున్నారు. ఈ సదుపాయం ప్రారంభమైంది. అక్టోబర్ 31 వరకు కొనసాగుతుంది. సెప్టెంబర్, అక్టోబర్‌లలో ఎక్కువ పండుగలు వస్తున్నందున ఈ పథకం అమలు చేస్తున్నారు.

కొత్త వెసులుబాటు ప్రకారం నెహ్రూ పార్కు-విమానాశ్రయం వరకు రూ.60 గా ఉన్న ఛార్జీ ఇప్పుడు రూ.48 కితగ్గింది. అన్ని రకాల మెట్రో కార్డులు, టికెట్‌లకు ఇది వర్తిస్తుంది. ఛార్జీలు తగ్గటంతో మెట్రో రైలులో ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్రో రైలు అధికారులు పేర్కొన్నారు.

# ముద్రగడ పాదయాత్ర

### కిర్లంపూడిలో తీవ్ర ఉత్కంఠ .. భారీ మద్దతుదారులతో యాత్ర
### చేతులు ఎత్తేసిన పోలీసులు



కిర్లంపూడి: గత కొన్నిరోజులుగా 'ఛలో అమరావతి' పేరిట పాదయాత్ర చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న కాపు నేత ముద్రగడ పద్మనాభం ఎట్టకేలకు గడప దాటారు. భారీ మద్దతుదారుల నడుమ పోలీసుల నిర్బంధాన్ని బేఖాతరు చేస్తూ ఆయన ఆదివారం పాదయాత్ర ప్రారంభించారు. తన నివాసం నుంచి బయలుదేరి రాజుపాలెం మీదుగా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గత కొన్నిరోజులుగా పాదయాత్ర చేసేందుకు ముద్రగడ చేస్తున్న ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం కూడా ఇంటినుంచి బయటకు వెళ్లకుండా ముద్రగడను పోలీసులు మొదట అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు సర్కారుపై నిప్పులు చెరిగారు. కాపు ఉద్యమంపై చంద్రబాబు ఎందుకు ఉక్కుపాదం మోపుతున్నారని నిలదీశారు.

అనంతరం కొద్దిసేపటికే ముద్రగడకు మద్దతుగా పెద్దయెత్తున కాపు నేతలు, అనుచరులు తరలివచ్చారు.

దీంతో పోలీసులను తోసేసి.. వారి నిర్బంధాన్ని దాటుకొని మరీ ఇంటి నుంచి ముద్రగడ పాదయాత్రకు బయలుదేరారు. ముద్రగడ వెంట భారీగా మద్దతుదారులు ఉండటంతో పోలీసులు కూడా చేతులు ఎత్తేశారు. దీంతో ముద్రగడ 'ఛలో క్లిరంపూడి'కి పిలుపునిచ్చారు. తన మద్దతుదారులంతా కిర్లంపూడి రావాలని, అక్కడి నుంచి 'ఛలో అమరావతి' పాదయాత్ర చేపడుదామని ముద్రగడ తన అనుచరులకు సూచించారు.

భారీ మద్దతుదారుల నడుమ ఆయన పాదయాత్రగా రాజుపాలెం చేరుకున్నారు. సీఎం చంద్రబాబునాయుడు కాకినాడలో పర్యటిస్తున్న సమయంలోనే ముద్రగడ పోలీసుల నిర్బంధాన్ని దాటుకొని పాదయాత్ర ప్రారంభించడం కిర్లంపూడిలో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. భారీ మద్దుతుదారుల నడుమ ఆయన పాదయాత్రగా వెళుతుండటంతో పోలీసులు ఆయనను అడ్డుకునే అవకాశముందని తెలుస్తోంది.

# రైతులకు న్యాయం చేస్తాం : సంతోష్‌లాడ్

బళ్లారి :తుంగభద్ర నీటి విడుదలపై ఆగస్టు 29న బెంగళూరులో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్ తెలిపారు. రైతులతో సమావేశమైన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ వాటా, తాగునీటి అవసరాలకు పోను ప్రస్తుతం లభ్యమైన నీటిలో 22 టి.ఎం.సి.లు నిల్వ ఉంటుంది. బళ్లారి, రాయచూరు, కొప్పళ జిల్లాలకు ఆ నీటిని ఏవిధంగా పంపిణీ చేయాలన్నది ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారిందన్నారు. నిరుటికంటే ఈ ఏడాది సమారు 5 టి.ఎం.సి.లు ఎక్కువగా ఉన్నా కాల్వలకు నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 26కి తుంగభద్ర నుంచి కాల్వలకు నీటిని విడుదల చేయడంతో సుమారు 24 టి.ఎం.సి.లు రైతులు వాడుకున్నారు. ప్రస్తుతం నిరుటి కంటే సుమారు 25 శాతం నీటి నిల్వ తక్కువగా ఉంది. దీన్ని రైతులు అర్థం చేసుకోవాలన్నారు. తుంగభద్ర నిర్మాణం నుంచి నేటివరకు నీటి లభ్యతపై గణాంకాలతో ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వాటాలు పోతే కేవలం కర్ణాటకకు 35 టి.ఎం.సి.లు వస్తాయి. తాగునీటి అవసరాలు, ఆవిరయ్యే నీరు పోను వ్యవసాయానికి 22 టి.ఎం.సి.లు మిగులుతాయి. ఆ నీటిని బళ్లారి, రాయచూరు, కొప్పళ జిల్లాలకు ఇవ్వాలి. ప్రతినిత్యం 7,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే 30 రోజుల్లో ఖాళీ అవుతాయి. దీన్ని రైతులు అర్థం చేసుకుని ఆరుతడి పంటలను వేస్తే బాగుంటుం దన్నారు. రైతుల నుంచి వ్యక్తమైన అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 29న ఐ.సి.సి. సమావేశం అనంతరం కాల్వలకు నీటిని తప్పనిసరిగా విడుదల చేస్తామన్నారు.

# నీట్ ర్యాంకర్లకు ప్రవేశపత్రాలు

చెన్నై : నీట్‌లో మొదటి పది స్థానాలు పొందిన వారికి చెన్నై వైద్య కళాశాలలో చేరేందుకు అనుమతిస్తూ ప్రవేశపత్రాలను ఆరోగ్యశాఖ కార్యదర్శి రాధాకృష్ణన్ అందజేశారు. నీట్ ఆధారంగా కౌన్సెలింగ్ మొదలైన విషయం తెలిసిందే. మొదటి రోజు ప్రత్యేక ప్రతిభావంతులు, క్రీడా విభాగం, మాజీ సైనికుల వారసులకు కౌన్సిలింగ్ జరిగింది. సాధారణ విభాగ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మొదటి 10 స్థానాలు పొందిన విద్యార్థులకు ఆరోగ్యశాఖ కార్యదర్శి రాధాకృష్ణన్ ప్రవేశ పత్రాలను అందజేశారు. ప్రస్తుతం మొదటి ర్యాంకులో ఉన్న విద్యార్థి సులేమాన్ ర్యాంకులు విడుదలైనప్పుడు 27 స్థానంలో ఉన్నాడు. అతడి ముందున్న 26 మంది విద్యార్థులు అఖిల భారత కోటాలో జిప్మర్ వైద్య కళాశాలలో చేరారు. దీంతో సలేమాన్ రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకున్నాడు. మొత్తం 1209 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.



## అమెరికా అధ్యక్ష పీఠాన్ని ప్రవాస తెలుగువారు అధిరోహించాలి

అమరావతిః నందమూరి తారకరామారావు 1993 జులై 16వ తేదీన తన అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన అనంతరం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏదో ఒకరోజున ప్రవాస భారతీయులు మరీ ముఖ్యంగా ప్రవాస తెలుగువారు అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహిస్తారని పేర్కొన్నారని నాడు ఆయన్ను వింతగా చూసిన జనాలు నేటి అమెరికా జీవనంలో ప్రవాస తెలుగువారు అమెరికా రాజకీయాలతో పెనవేసుకున్న బంధాలను చూస్తుంటే వారు తప్పకుండా ఎన్‌టీఆర్ ఆశయాలను సాధిస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం డెట్రాయిట్ తెలుగు సంఘం(డీటీఏ) 40వ వార్షికోత్సవాల్లో కీలకోపన్యాసం చేసిన ఆయన తానా మాజీ అధ్యక్షులు, డెట్రాయిట్ ప్రాంతానికి చెందిన డా.ముక్కామల అప్పారావు, డా.బాబీ ముక్కామల. కాట్రగడ్డ కృష్ణప్రసాద్ వంటివారు స్థానిక సెనేటర్లు, అమెరికా కాంగ్రెస్ సభ్యులతో ఎంతో చొరవగా మసులుతున్నారని, ఇవి కేవలం పరిచయాలుగా మిగిలిపోకుండా తమ తర్వాతి తరానికి మరింత గుర్తింపు, బలం చేకూర్చే విధంగా తమ పిల్లలను అమెరికా రాజకీయాల వైపు ఉద్యుక్తులను చేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. అమెరికన్ రాజకీయ నాయ్కులు భారతీయుల శక్తి, యుక్తులను గుర్తించి అడిగిన వెంటనే ఇటువంటి సభలకు తరలివస్తున్నారని, వారికి మన సత్తా తెలిసినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రవాస యువతను రాజకీయల వైపు ఆకర్షించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. భారతీయత నేర్పిస్తూనే, భారతదేశం చూపిస్తూనే, వారిలోని ఆ అమెరికత్వానికి ద్వితిభావనతో గౌరవం చేయాలని కోరారు. అనంతరం మేరీల్యాండ్ ప్రతినిధుల సభ సభ్యురాలు కాట్రగడ్డ అరుణా మిల్లర్ మాట్లాడుతూ తనకు ఎంతో ఇచ్చిన అమెరికాకు తాను కేవలం ప్రజాసేవ ద్వారా మాత్రమే తిరిగి రుణం తీర్చుకోగలనని విశ్వాసం చేతనే రాజకీయాల్లోకి అడుగిడానని తెలిపారు. డాన్ కిల్డీ మాట్లాడుతూ భారతీయులను ఈ దేశం సగర్వంగా ఆలింగనం చేసుకుంటోందని, అధ్యక్షుడు ట్రంప్ తెంపరితనాన్ని పట్టించుకోవల్సిన అవసరం లేదని తెలిపారు. డా.ముక్కామల బాబీ మాట్లాడుతూ తెలుగువారు గర్వించే స్థాయిలో మిషిగన్‌లో నివసిస్తున్నారని, ఐకమత్యంగా సాగితే అద్భుతాలు సాధించవచ్చునని పేర్కొన్నారు. అనంతరం వీరిని వేడుకల చైర్మన్ కోనేరు శ్రీనివాస్, సమన్వయకర్త మారెంరెడ్డి సాగర్, అధ్యక్షుడు అంచె హర్షల నేతృత్వంలో ఘనంగా సత్కరించారు.




# విజయభాను

విశాఖపట్నం, సోమవారం 28-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 346 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రతీ ఒక్కరూ చట్టాలను

# గౌరవించాల్సిందే

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తప్పించుకోలేరు



దిల్లీ: దేశంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాల్సిందేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు వీటిని అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం 35వ మన్ కీ బాత్ కార్యాక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రూపంలోనూ హింసను సహించబోమన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడుతుందని, చట్టం ముందు అందరూ సమానులే అని హరియాణాలో జరిగిన హింసాత్మక ఘటనలను ఉదహరిస్తూ పేర్కొన్నారు. కులం, తీవ్రవాదం, లంచగొండితనం, అపరిశుభ్రత నుంచి దేశాన్ని కాపాడుతామని ప్రజలందరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. నూతన ఆర్థిక, పన్ను విధానాలు.. నిజాయతీ సంస్కృతిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ నెల ఆగస్టు 28తో తరువాయి 2లో

# ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేస్తా

### అక్కడ డేరా బాబా.. ఇక్కడ జగన్ .. కాకినాడ ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు నాయుడు




కాకినాడ: హరియాణాలో డేరా బాబా ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించారని, ఇక్కడి ప్రజలను రెచ్చగొట్టేందుకు జగన్ యత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేడ్కర్ భవన్‌లో మహిళా సంఘాలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రిని తిట్టాలని ప్రజలను జగన్ రెచ్చగొడుతున్నారని సీఎం అన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో కొనసాగే అర్హత తరువాయి 2లో

### టేకిట్ ఈజీ



ఇలా అయితే మన నేత ఎప్పటికి అమరావతి చేరేను? మనం ఇంటికి ఎప్పుడు చేరతామో తెలియడం లేదు!!

# మీకు తోడుగా నేనుంటా



### బాబు పాలన అవినీతిమయం

### వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్

కాకినాడ: తనను నమ్మి చంద్రబాబుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కాకినాడ ప్రజలకు ఏపీ ప్రతిపక్ష నేత, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం నగరంలోని డెయిరీఫామ్ సెంటర్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. మూడున్నరేళ్ల చంద్రబాబు పాలన అవినీతి, అక్రమాలమయమని తరువాయి 2లో






### బ్రాండిక్స్ ఆధ్వర్యంలో
# 18వ ఉచిత కంటి వైద్య శిబిరం

అచ్యుతాపురం: బ్రాండిక్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం 18వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరంలో వైద్యులు 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 80 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. వీరిలో 200 మందికి కళ్ళ అద్దాలు అవసరం కాగా 70 మందిని శస్త్ర చికిత్స లకు ఎంపిక చేసారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసిన వారిని కాకినాడలో కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు భారత్ బ్రాండిక్స్ ప్రతినిధి దొరస్వామి తెలిపారు.



# ఘనంగా మధర్ థెరిస్సా జయంతి వేడుకలు



విశాఖపట్నం: ఛైల్డ్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు గంట్యాడ శంకరరావు ఆధ్వర్యంలో శనివారం దొండపర్తి 15వవార్డు, ఎస్సీ కాలనీ యందు ఉన్న కార్యాలయంలో మధర్ థెరిస్సా జయంతి పురస్కరించుకొని బాలల హక్కుల ఐక్యవేదిక కన్వీనర్ బి.హరి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సీఆర్ఎఫ్ అధ్యక్షులు గంట్యాడ శంకరరావు, సిఆర్ఎఫ్ ప్రతినిధి ఎండి.జమలా, బి.హరి చేతుల మీదుగా పిల్లలకు పలకలు, పుస్తకాలు, పెన్సిల్, కేకులు, చాక్‌లెట్లు పంపిణీ చేశారు. పుస్తకం, పలక లేక పిల్లలు చదువు ఆగకూడదు. వారికి సహకరిద్దాం, మధర్ థెరిస్సా సేవలను మనం ఆదర్శంగా తీసుకోవాలని, మరికొంతమంది సమాజ సేవకు ముందుకు రావాలని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో సిఆర్ఎఫ్ ప్రతినిధులు ఎం.రామకృష్ణ, జమీలా సమీరా, జి.శాంతకుమారి, ఎస్.చైతన్య, బంగారు రవి శంకర్, వై.గౌరీ తదితరులు పాల్గొన్నారు.

**1987వ బ్యాచ్ నాటి అన్నపూర్ణేశ్వరి ట్యూటోరియల్ కాలేజి పూర్వ విద్యార్థు లందరూ 30 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆదివారం డైమండ్ పార్క్ దగ్గర ఉన్న ప్రముఖ హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.**



# ఇళ్లు, దీపాలకు సత్వరంగా జియోట్యాగింగ్

శ్రీకాకుళం : జిల్లాలోని పంచాయతీల్లో ఇళ్లు, పంచాయతీ ఆస్తులతో పాటు విద్యుత్తు దీపాలకు సంబంధించిన జియో ట్యాగింగ్ పనులు వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డీలతో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందరేగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా మంజూరైన పంచాయతీ, అంగన్‌వాడీ భవనాల పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. స్థల సమస్య లను స్థానిక రెవెన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరిం చాలన్నారు. విద్యుత్తు బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు అందించాలన్నారు. చంద్రన్న బీమా నిమిత్తం అవసరమైన మరణ ధ్రువపత్రాలు రెండు రోజుల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు అందిం చాలన్నారు.

వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ లీలావతి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.సత్యనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారులు జె.రమాప్రసాద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు సమైక్యతా భావం పెంపొందిస్తాయి

### జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి



శృంగవరపుకోట : క్రీడలు జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందిస్తాయని జిల్లాపరిషత్తు అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి అన్నారు. కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఆమె శనివారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీలకు కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు, పాండిచ్చేరి నుంచి మొత్తం 450 మంది నవోదయ విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించిన స్వాతిరాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. జ్యోతి ప్రజ్వలనతో పోటీలను స్వాతిరాణి ప్రారంభించారు. అనంతరం నిర్వహించన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కిల్తంపాలెం నవోదయలో ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జిల్లాకే గర్వకారణమన్నారు. నవోదయ ప్రధానాచార్యులు అంజయ్య మాట్లాడుతూ రజతోత్సవం జరుపుకున్న ఈ విద్యాలయంలో 28వ ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీకాకుళం నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు, జడ్పీటీసీ సభ్యు రాలు సుకురు రామలక్ష్మి, తలారీ సర్పంచి రెడ్డి భవాని, మార్కెటింగు సొసైటీ ఉపాధ్యక్షురాలు సావి త్రమ్మ, సాంబరాజు, చిన్నంనాయుడు పాల్గొన్నారు. సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### కాశీపట్నం బ్యాంకు పరిధిలో
# ట్రైకారు ఋణములు పంపిణీ



అనంతగిరి : మండలంలో కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో 11మంది గిరిజనులకు ట్రైకార్ ఋణములు మేకలు మరియు గొర్రెలు పంపిణీ కార్యక్రమము జరిగి నది. ఈ కార్యక్రమమునకు అనంతగిరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గుజ్జెల పైడితల్లి అనంతగిరి మండల పరిషత్ అధికారి రమేష్ రామన్ భీంపోలు గుమ్మకోట ఎంపి టీసీలు పల్లి సరస్వతి, కొర్రకొండమ్మ, పంచాయతీ కార్య దర్శులు ప్రసాదు, దుర్గా ప్రసాదు హాజరైనారు.

# మాధవధార స్మశానవాటిక అభివృద్ధి అభినందనీయం

### జివియంసి హెల్త్ ఆఫీసర్ మురళీమోహన్



మాధవధార : మాధవధార స్మశానవాటిక అభివృద్ధికి కృషి చేస్తున్న మాధవధార స్థానికులకు ఎంతో అభినందనీయమని జివియంసి హెల్త్ ఆఫీసర్ మురళీ మోహన్ అన్నారు. మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో మాధవధార స్మశానవాటిక క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖనగర అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానికులు, స్థానిక సంఘాలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి జివియంసి అభివృద్ధికి కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రతి నెలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర తెలుగు యువత కార్యదర్శి సనపల వరప్రసాద్, శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరామమూర్తి, సనపల అప్పలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.రామచంద్రరావు, ఎం.గంగాధర్‌రావు, సనపల శ్రీకాంత్, ఎన్.ఈశ్వరరావు, ఎస్.రామకృష్ణ, నంబాల అశోక్‌బాబు, ఎస్.సత్య నారాయణ, చౌదరి కల్యాణకుమార్, గొల్లపల్లి లక్ష్మణరావు, నంబాల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

### రవీంద్రనగర్‌లో వైన్‌షాపు ప్రారంభాన్ని అడ్డుకున్న
# బొట్టా ఈశ్వరమ్మను అరెస్టు చేయడం దుర్మార్గం



విశాఖపట్నం : 36వవార్డు రవీంద్రనగర్ మెయిన్ రోడ్డులో కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ షాపును ప్రారంభించాడాన్ని అడ్డుకున్న స్థానికులను, వార్డు సిపిఎం కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కార్యదర్శి బి.పద్మ తీవ్రంగా ఖండించారు.

గత 45రోజుల నుండి రవీంద్రనగర్‌లో వైన్‌షాపు నివాస ప్రాంతంలో పెట్టరాదని స్థానికులు టెంట్ వేసుకుని శాంతి యుతంగా ఆందోళన చేస్తున్నారన్నారు.

కాని తెలుగుదేశం ప్రభుత్వం వైన్‌షాపు యాజమానులకు కొమ్ముకాస్తూ పోలీసులను రక్షణ ఇచ్చి కనకదుర్గ వైన్‌షాపును ప్రారంభించడం దుర్మార్గం. ఈ వైనుషాపు ప్రారంభాన్ని అడ్డుకున్న సిపిఎం పార్టీ నగర నాయకులు, వార్డు కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మను, స్థానిక మహిళ కమల గార్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అన్యాయం. తెలుగుదేశం, బిజెపి ప్రభుత్వాలకు ప్రజల రక్షణ కంటే వైనుషాపు యజమానుల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు.

నెలరోజుల పైగా ఇక్కడ ప్రజలు పోరాటం చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఎందుకు వైనుషాపును తొలగించ లేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ వైనుషాపు తొలగించాలని, అరెస్టుచేసినవారిని బేషరతుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు.

# నీటమునిగిన వరి పొలాలు

సారవకోట : ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు సారవకోట మండలం మాళువ రెవెన్యూ పరిధిలో ప్రవహిస్తున్న మహేంద్రతనయ నదితో పాటు పొగడవిల్లి, పెద్దగెడ్డల్లో వరద ఉధృతి పెరగడంతో మాళువ, నౌతళ, దనుపురం గ్రామాల్లోని 100 ఎకరాల్లో వరి పొలాలు నీటమునిగాయి. కనుచూపు మేరలో నీరు పొలల్లో నిల్వ ఉండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మెళియాపుట్టి, పాతపట్నం, ఒడిశా ప్రాంతంలో వర్షం అధికంగా కురవడంతో నీటి ప్రవాహం పెరిగిందని రైతులు తెలిపారు. వరద ఉధ ృతికి కాలువలకు పలుచోట్ల గండ్లు పడినట్లు వారు తెలిపారు. దిగువన ఉన్న వంశధార గొట్టాబ్యారేజీకు మహేంద్ర తనయ, పొగడవెళ్లి, పెద్దగెడ్డ నీరు చేరాల్సి ఉండగా, గొట్టాబ్యారేజీలో నీటి నిల్వతో నీరు పోటెత్తినట్లు వారు తెలిపారు. వరి పొలాలు నీట మునిగిన విషయాన్ని తెలుసుకున్న ఏవో మురళీధర్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

# పిడుగుపాటు బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

పార్వతీపురం : జిల్లాలో పిడుగు పాటుతో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, సూర్యనారాయణ డిమాండు చేశారు. ఇక్కడ నాయకులతో కలసి వారు విలేకర్లతో మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం అందించి వీధిన పడకుండా చూడాలన్నారు. వాతావరణ శాఖ పిడుగు పడే ప్రాంతాన్ని ముందుగా ప్రకటిస్తోందని, ఆ సమా చారాన్ని రెవెన్యూ యంత్రాంగం తెలుసుకొని గ్రామాల్లో దండోరా వేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ రైతులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాభావంతో ఉభాలు సరిగా సాగలేదని, కరవు జిల్లాగా ప్రకటించాలని వారు కోరారు. ఈ సమావేశంలో చెరకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మంనాయుడు, రైతు సంఘం నాయకులు అప్పారావు, కె.రవీంద్ర పాల్గొన్నారు.

# 12 ఏళ్ల బాలుడు అదృశ్యం

ఎస్.కోట: ఎస్.కోట పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన చక్రధర్(12) అద ృశ్యమయ్యాడు. స్థానిక రామన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చక్రధర్ భోజనానికి ఇంటికి వస్తూ అదృశ్య మయ్యాడు. అతను ఎంతకీ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### హార్బర్ ఏర్పాటుకు
# స్థల సర్వే ప్రారంభం

ఎచ్చెర్ల : ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామం సముద్రతీరంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు కోసం వేప్‌కాస్ (డబ్లు ఏపీసీవోఎస్- వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్) లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థల సర్వే చేపట్టారు. వేప్‌కాస్ సంస్థ ఇంజినీర్ పీటీ జోయ్ మాట్లాడుతూ వారం రోజులపాటు స్థానికంగా ఉండి నిర్దేశించిన స్థలానికి నాలుగు వైపులా రెండు కిలోమీటర్లు మేర సర్వే చేస్తామన్నారు. సముద్రంలోనూ రెండు కిలోమీటర్ల మేర సర్వే నిర్వహిస్తామన్నారు. దీనికి స్థానిక మత్స్యకారులు సహకరిం చాలని కోరారు. ఈ సర్వే నివేదిక ఆధారంగా మరోసారి పూర్తిస్థాయి బృందం వచ్చి నెలరోజుల పాటు సర్వే చేస్తారని వివరించారు. నివేదికల ప్రకారం మినీ లేదా మేజర్ హార్బర్ ఏర్పాటు నిర్ధారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేప్‌కాస్ సంస్థ ఇంజినీరు జి.గణేష్, సర్పంచి అల్లుపల్లి రాంబాబు, మత్స్యశాఖ సంయుక్త సంచాలకుడు వి.వి.క్రిష్ణమూర్తి, ఎఫ్‌డీవో సత్యనారాయణ, మత్స్యకారులు పాల్గొన్నారు.



**ఈ నెల 29 వ తేదీ మంగళవారం సాయంత్రం జరగబోయే తెలుగుభాషా దినోత్సవ వేడుకల సందర్భంగా గోడ పత్రికలు మరియు బ్యానర్ విడుదల. మద్దెల పాలెం సెంట్రల్, తెలుగు తల్లి విగ్రహం వద్ద సాయంత్రం 4గంటలకు జరిగింది. ఈ కార్యక్రమములో మోపిదేవి విజయగోపాల్, డా. దుగ్గిరాల విశ్వేశ్వరరావు, సమైక్యభారతి రాష్ట్ర అధ్యక్షులు కోరుకొండ రంగారావు, కొణతాల రాజు, రాష్ట కన్వీనర్ కన్నయ్య, కిలాన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.**

# అంగన్‌వాడీ సేవలకు స్మార్టుఫోన్లు: పీడీ

గజపతినగరం : అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవల మెరుగుకు, ఆన్‌లైనులో సమాచారం చేరవేతకు వీలుగా జిల్లా వ్యాప్తంగా 3729 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్టుఫోన్లు అందిస్తామని జిల్లా ఐసీడీఎస్ పథక సంచాలకులు ఏఈ రాబర్ట్సు అన్నారు. బొండపల్లి మండలం బోడసింగిపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. చిన్నారులకు భోజనాలను ఆకుల్లో వడ్డించడాన్ని గమ నించి మండి పడ్డారు. ఈ కేంద్రం కార్యకర్తను, సహాయకురాలిని సస్పెండ్ చేసేందుకు కలెక్టర్‌కు సిఫార్సు చేస్తామని, పర్యవేక్షకురాలికి శ్రీముఖం జారీ చేస్తామని పేర్కొన్నారు. గజపతినగరం బాలసదనం పనితీరూ అధ్వానంగా ఉందని అసంత ృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం లోపించిందని, విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నందున బాలసదనం సూపరింటెండెంట్, మేట్రిన్ లకు శ్రీముఖాలు జారీ చేస్తామని తెలిపారు. వెంటనే 60 మందిని చేర్పించాలని వారిని ఆదేశించారు. ఈ సందరేగా పీడీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పనితీరును తెలుసు కునేందుకు ఇతర ప్రాజెక్టులకు చెందిన అధికారులతో మూల్యాంకణ చేసి, ఏబీసీడీలుగా విభజిస్తామని తెలిపారు. సీడీ గ్రూపుల్లో ఉన్న కేంద్రాల పనితీరు మెరుగుకు చర్యలు తీసు కుంటామన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల విషయంలో ఆరోపణలు వస్తున్నందున సీడీపీవోలు ముందుగా తనిఖీ చేయాలనే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే గుడ్లు తూకంవేసి కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. కిషోరబాలికలకు మెడిసిన్, ఇంజనీరింగ్ విద్యార్థినులతో అవగాహన కల్పించేందుకు కొత్తగా కిషోర్ వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ పథకంలో బాలికలకు సత్ప్రవర్తన, మంచి నడవడిక పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.

జిల్లాలో అంగన్‌వాడీల పర్యవేక్షణకు 45ఏళ్ల వయస్సు లోపు, పదేళ్లుగా అంగన్‌వాడీ కార్యకర్తగా ఉండి, డిగ్రీ చదివిన వారికి అవకాశం కల్పిస్తామని, తాత్కాలిక పర్యవేక్షకులుగా 51మంది నియమించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. సామాజిక బాధ్యత పథకంలో భాగంగా హెచ్‌పీఎల్ బ్యాటరీస్ సంస్థ పూసపాటిరేగ మండలంలో 15 అంగన్‌వాడీ కేంద్రాలను దత్తత తీసుకుందన్నారు. దాతలు ముందుకు వచ్చి కేంద్రాలను అభివ ృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీడీ కార్యాలయం లైజనింగ్ అధికారిణి సుజాత, గజపతినగరం కార్యాలయ సీనియర్ సహాయకురాలు జ్యోతి పాల్గొన్నారు.

# పిల్లలందరికీ టీకాలు వేయాలి

కొట్టాం : ఎంఆర్ టీకాలు పిల్లలందరికీ వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టరు కిశోర్‌కుమార్ తెలి పారు. ఎస్.కోట మండలం లోని కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శిం చారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఉప కేంద్రాల పరిధిలో ప్రతి ఏఎన్ఎం 15 ఏళ్లలోపు పిల్ల లకు టీకాలు శతశాతం పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పర్య వేక్షకులు సహకరించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య అధికారి కె.వేణు గోపాలరావు మాట్లాడుతూ 97 శాతం టీకాల కార్యక్రమం పూర్తయినట్లు పేర్కొన్నారు.

